Assembles Of The Living Elohim (1. Tim 3:15) India presents............ సత్యసంబంధులందరూ నా మాట వినుదురనెను..

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
**Postal Regd. No. H/APM/01/2009-2011**
Valid upto 12/2011
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 50/-**
To :

Editor & Publisher :
Bro. I$AAC E. KUSUMA
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Website : www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Office : Ph: 98493 85038

VOLUME : 13 SEBAT 5771 (JANUARY 2011) PAGES:4 ISSUE 151

హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మత శాఖల వారి కొరకు కాదు

# ద్రాక్షతోటలను చెరుప్పు గుంటనక్కలు

(Revised and enlarged previous article of July 2004)

– బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

**–మన ద్రాక్షతోటలు పూతపట్టియున్నవి. ద్రాక్షతోటలను చెరుపు నక్కలను పట్టుకొనుడి. సహాయము చేసి గుంటనక్కలను పట్టుకొనుడి. ప.గీ. 2:15**

**–మీరు వెళ్ళి, ఆ నక్కతో ఈలాగు చెప్పుడి. లూకా 13:32.**

ద్రాక్షతోటలను చెరుపు నక్కలంటే యషువ మెస్సీయ సమాజములను చెరిపేయుక్తిగల మనుష్యులే. నక్క జిత్తులమారి వేషాలు వేసే జంతువు. దాని లక్షణములు కలిగిన వారే ఈ ద్రాక్షతోటలను చెరిపే గుంటనక్కలు. ఈ గుంటనక్కలు ఎప్పుడూ మెస్సీయ సమాజములను పాడుచేస్తూ ఉంటారు. **ఎక్కడైతే పరమతండ్రి యొక్క పని సక్రమముగా, జరుగుతూ ఉంటుందో అక్కడ చేరతాయి ఈ గుంటనక్కలు.** అక్కడనుండి మొదలుపెడతాయి. సమాజములలో రాజకీయములు, జిత్తులమారి వేషములు వేస్తూ ఉంటాయి. అది వాటి పని.

మెస్సీయ పరిచర్యకు శాస్త్రులు, పరిసయ్యులు, సద్దూకయ్యులు మొ॥గు వారు గుంటనక్కలు. నెహెమ్యా పరిచర్యకు సన్బల్లటు, టోబియాలు గుంటనక్కలు. అటులనే మన పరిచర్యకు కొన్ని గుంటనక్కలుంటాయి. అవి పెద్దలుగా గాని, విశ్వాసులుగా గాని, మరి యే విధముగానైనా మనకు తారసపడవచ్చు. ఆ గుంటనక్కల ఆత్మ మనిషిలో ప్రవేశించేవరకు వారు బాగానే ఉంటారు. అది ప్రవేశించాక సమాజములలోఅలజడులు, రాజకీయములు, కుట్రలు, కుతంత్రములు మొదలెడతారు. ఈ గుంటనక్కలకు వాక్యమే బుద్ధి చెపుతాది. వాక్యము ఎరిగినవారు ఈ గుంటనక్కలను చాలా సులభంగా గుర్తించవచ్చు.

**1) <u>ఈ గుంటనక్కలు యషువ మెస్సీయ బోధకు తట్టుకోలేక</u>**

అభ్యంతరంపడిపోయి.......................................................మత్తయి15:12
వెనుకసణుగుకుంటూ .......................................................యోహాను 6:61, 7:12
- ఇది కఠినమైన మాట ఎవడు వినగలడు అని............................ యోహాను 6:60
- ఆలాగైతే ఎవడు రక్షణ పొందగలడు అని...............................మత్తయి 19:25
- పాపములు ఎత్తి వ్రాస్తున్నాడని........................................ యోహాను 8:8,9
- విమర్శ బోధ చేస్తున్నాడని...............................................1 కొరింథీ 14:24
- వాక్యంతో నరికేస్తున్నాడనీ, పొడిచేస్తున్నాడనీ..............................అ॥కార్య 2:37, 5:33
- తిట్టేస్తున్నాడనీ............................................................లూకా 16:14
- నోరుముయ్యించేస్తున్నాడనీ..................................................మత్తయి12:34
- బహిరంగంగా ఖండిస్తున్నాడనీ............................................ అ॥కార్య 18:25, 28
- మోమోటము ముఖస్తుతి చెయ్యడంలేదని................................మత్తయి 22:16
- పత్రికలు వ్రాసి మమ్ములను దుఃఖపరుస్తున్నాడని.........................2 కొరింథీ 7:8-11
- ప్రసంగం చేస్తుంటే భయం పుడుతున్నదని................................అ॥కార్య 24:25
- కలవరపరుస్తున్నాడనీ.........................................................లూకా 24:38, అ॥కార్య 9:22)
- బహు బలమైన కానుకలను తెచ్చేవారిని సహితం పట్టించుకోవడం లేదని..2 రాజులు 8:9-10 మార్కు 12:41, లూకా 1:53
- గృహదర్శనములు చెయ్యడంలేదని........................................ లూకా 10:7

ఇంకా రకరకాల ఎలిగేషన్స్/విమర్శలు చేసినారు. ఇప్పుడు అలాగే చేస్తారు.

ఆయన బోధను తట్టుకోలేక, ఆయనను ఏదో విధంగా అన్-పాపులర్ చెయ్యాలని, ఆయనమీద ఏదో బురద చల్లాలని, ఆయనను ఏదోవిధంగా తప్పు పట్టాలని రకరకాల కుట్రలు, కుతంత్రాలు చేసి ఆఖరికి ఆయనను మతిచలించినవాడనీ (మార్కు 3:21), దయ్యము పట్టినవాడనీ (యోహాను 8:48), బెయెల్జెబూలనీ (మత్తయి 10:25), జనులను మోసపుచ్చువాడనీ (యోహాను 7:12), సమరయుడనీ (యోహాను 8:48), పాపి అనీ (యోహాను 9:24), అక్రమకారుడనీ (లూకా 22:37), తిండిబోతనీ, మద్యపాననీ, సుంకరులకును పాపులకును స్నేహితుడని (మత్తయి 11:29), మొ॥గు తప్పుడు మాటలు ఉపయోగించి ఆయన బోధను ప్రజలు వినకుండా చెయ్యాలని చూసారు. కాని వారు ఎన్ని కుయుక్తులు, కుట్రలు, కుతంత్రములు పన్నినా ఆయన బోధను అడ్డుకోలేకపోయారు. ఆయన అభిషిక్తుడు గనుక అధికారంతో బోధించాడు. ఆయన పిలుపు ద్వారా వచ్చినవారు కూడా ఇదే విధంగా ప్రజలలో అన్-పాపులర్ చెయ్యబడే విధంగా గుంటనక్కలు వాటి పని అవి చేస్తూ ఉంటాయి. కాని ఆయన పరిచారకులు ఆయనవలెనే అధికారంగా బోధిస్తూ ఈ గుంటనక్కలను సాతాను సమాజములలోనికి తరిమివేస్తారు.

**2) <u>ఈ గుంటనక్కల కళ్ళు ఎప్పుడూ డబ్బుమీదే ఉంటాయి,</u>**

గనుక సమాజములలోనియావె ధననిధిని గూర్చి మాట్లాడతారు. మార్కు 14:3-9, మత్తయి 26:6-13, యోహాను 12:3-8. ఇక్కడ మెస్సీయ కొరకు ఒక స్త్రీ విలువైన అత్తరును తెచ్చి ఆయన కొరకై దానిని వాడుచుండగా, **“ఎందుకింత నష్టం? ఆ అత్తరు అమ్మి బీదల కియ్యవచ్చును గదా?”**అని అంటున్నారు. ఎందుకంటే అది బీదలమీద ఉన్న శ్రద్ధకాదు. ఆ ధనమును దొంగిలించడాన్కి వాడు అలా అంటున్నాడు. యోహాను 12:5,6. సమాజములను చెరిపే గుంటనక్కలూ అంతే. మెస్సీయ ధననిధిలోనికి డబ్బుని రానివ్వరు. అననీయ-సప్పీరాల వలె (అ॥కార్య 5:1-11) ఆయన సొమ్మును వేరే పనులకు మలుస్తారు. ఈ గుంటనక్కలు దశమభాగాలు యివ్వరు. (హోషేయ 9:4). యిచ్చేవారిని యివ్వనివ్వరు. విస్తారమైన దీవెనలు విశ్వాసులపై కుమ్మరింపబడకుండుటకై (మలాకీ3:10) వారిని దశమభాగం యివ్వకుండా చేస్తారు. సమాజానికిగాని సువార్త చేసే సువార్తికునికి గాని డబ్బు యివ్వవద్దు దాని వేరేగా దేనికైనా ఖర్చుపెట్టెయ్యి అని వాక్యమెరుగని విశ్వాసులకు బోధిస్తూ యావె ధననిధిని కొల్లగొట్టేలా చేస్తారు. ఇవి గుంటనక్కలు చేసే పనులు. ఆ డబ్బు వీరికే కావాలి.

**3)** ఈ గుంటనక్కలు అమాయక విశ్వాసులను చెరుపుతూ ఉంటారు. అ॥కార్య 13:7-9, లూకా 13:14-17. **ఎలుము అనే గుంటనక్క :** సౌలు, బర్నబాలు వాక్యం చెప్తుండగా సెర్గిపౌలు అనే అధిపతిని విశ్వాసము నుండి తొలగింపయత్నంచాడు. అటులనే **సమాజమందిరపు అధికారి అనే గుంటనక్క** (లూకా 13:14) జన సమూహములను మెస్సీయ యొద్దకు రానివ్వకుండా అడ్డుకుంటున్నాడు

4) ఈ గుంటనక్కలు చిన్న చిన్న సమాజాలు కట్టి అసలు సమాజమునకు వెళ్ళనివ్వకుండా అడ్డుకుంటారు. 1 రాజులు 12:26-32. జనములు సత్యము తెల్సుకోకుండా ఉండేందుకు నిజమైన యావె ఆలయమునకు జనులు పోకుండా చేయుటకు కృత్రిమ ఆరాధనలు చేపడతారు. ఇందులో ప్రతీ పనికిమాలిన వాడూ, అర్హతలు లేనివాడు బోధకుడే **(వీరే యరోబాము సమాజముల దూడ యాజకులు అనే గుంటనక్కలు)**.

**5)** ఈ గుంటనక్కలు సత్యసంబంధులపై చెడు ప్రచారం చేస్తూ, ఆశలు ఎరచూపి అమాయక విశ్వాసులను చీలుస్తూ ఉంటారు. 2సమూ 20:12, 1సమూ 22:7-10. **సౌలురాజు అనే గుంటనక్క అంటున్నాడు** : దావీదు మీకు పదవులు పొలాలు ఇవ్వగలడా? ఇవ్వలేడు నేను ఇస్తాను రండి అంటూ ఎరచూపి జనాలను లాక్కుంటున్నాడు. డబ్బు ఎరపెట్టి గేలం వేస్తారు. అమాయకులను చెరుపుతూ ఉంటారు.

**6)** ఈ గుంటనక్కలు జనములకోసం దారులు కాచి, కౌగలించుకుంటారు, కపటమైన ముద్దులు పెడుతుంటారు. 2 సమూ 15:1-6. జనములను తన తట్టు త్రిప్పుకొనుటకు **అబ్షాలోము అనే గుంటనక్క** రాజుపై చెడు చెపుతూ కపట ప్రేమ కనపరుస్తున్నాడు. కఠినమైన చావు కొనితెచ్చుకున్నాడు.

**7)** ఈ గుంటనక్కలు నిజానిజాలు తెల్సుకోకుండా దూషిస్తూ, శాపనార్ధాలు పెడుతుంటారు. 2 సమూ 16:5-9. **(షిమీ అనే గుంటనక్క)** ఆఖరున కాళ్ళు పట్టుకుంటారు.

**8)** ఈ గుంటనక్కలు భారమైన నేరాలు మోపుతారు కాని ఋజువు చెయ్యలేరు **(యూదులు అనే గుంటనక్కలు)**. అ॥కార్య 25:7. ఆఖరున సిగ్గుపడతారు.

**9)**. ఈ గుంటనక్కలు పదవికి సరిపోకపోయినా, దొంగదారిలో పదవులు సంపాదింపచూస్తారు **(అబ్షాలోము అనే గుంటనక్క)**. 2సమూ 15:7-12. శిక్ష పొందుతారు.

**10)** ఈ గుంటనక్కలు సెంటిమెంట్స్ ద్వారా అయింట్‌మెంట్ వ్రాస్తు ఉంటారు. న్యాయాధి 9:1-3 (నేను మీ రక్తసంబంధిని అని లేక నేను మీ కులస్తుడను అని లేక మనమంతా ఒక స్థలమునకు చెందినవారమని సెంటిమెంట్స్ ఉపయోగిస్తారు), పరమతండ్రికి సెంటిమెంట్స్ లేవు. మత్తయి 12:46-50. ఆయన యాజకులకు కూడా సెంటిమెంట్స్ లేవు, ఉండవు, ఉండకూడదు. ద్వితీ 33:8-10, నిర్గమ 32:26-28. కాని ఈ గుంటనక్కలు మాత్రం సెంటిమెంట్స్‌తోనే సమాజములను చీల్చుతారు **(అబీమెలెకు అనే గుంటనక్క)**. ఇట్టి సెంటిమెంట్స్‌తో చేసినదానికి పరమతండ్రి వారిపై దురాత్మను పంపించాడు. న్యాయాధి 9:24 వైరములతో ఒకరిని ఒకరు వంచించుకున్నారు.

**11)** ఈ గుంటనక్కలు ఇబ్బంది పడుచూ, ఆకలిగొనుచూ దేశ సంచారము చేస్తూ ఉంటారు (యెషయా 8:20,21) భార్య, పిల్లలకు ఆహారము పెట్టలేనివాడు యావె సేవకుడెలా అవుతాడు? భార్యలు, భర్తలను పోషించాలా? లేక భర్తలు భార్యలను పోషించాలా? 1తిమోతి 3:1-5,12 ఏమి చెప్తుంది? ఆది 3:17-19 ప్రకారం పురుషుడు కష్టపడి తన కుటుంబమును పోషించవలెను. వీళ్ళు పోషించలేరు.

**12)** ఈ గుంటనక్కలు అప్పుచేసి తీర్చకుండా ఉంటారు. అప్పుచేయువాడు అప్పిచ్చిన వానికి దాసుడు (సామె 2:7) అని బైబిలు చెప్తుంటే అప్పు తీసుకుని అడ్డంతిరగడం గుంటనక్క పనికాదా? పరమతండ్రి ద్వారా దీవించబడినవారు అప్పు ఇస్తారే గాని అప్పు చెయ్యరు. (ద్వితీ 28:12, కీర్తన 37:26) ఎప్పుడూ అప్పులు చేసుకుంటూ బ్రతకడమనేది భక్తిహీనులకే తగును. **లేఖనములలో భక్తిహీనులు గుంటనక్కలకు సాదృశ్యంగా ఉన్నారు**

**13)** ఈ గుంటనక్కలు ఎప్పుడూ పరమతండ్రి బిడ్డలపై అసూయపడుచూ (ఆది 26:12-14), ఆయన బాధపరచని నీతిమంతుల మనస్సులను దుఃఖపరచుచూ (యెహెజ్కేలు 13:20), చెడు చెప్పుకుని తిరుగుతూ ఉంటారు వాళ్ళ డ్యూటీయే అది (మత్తయి 5:11, లూకా 6:22) వాళ్ళనోరు తెరచిన సమాధి (రోమా 3:13)

**14)** ఈ గుంటనక్కలు ఎదుటివారిని రెచ్చగొట్టేసి ఏమీ ఎరగని వారివలె ఉంటారు. (మత్తయి 27:20). వీరు మోసగాళ్ళు గనుక వెనుక చేయవలసినవన్నీ చేసి మౌనంగా ఉంటారు. (కీర్తన 107:42) మోసగాళ్ళు మౌనంగా ఉంటారని వాక్యం చెప్తుంది. చాలామంది మోసగాళ్ళు ఏమి ఎరుగని అమాయకుల్లా ముఖములు పెట్టి వెనుక మాత్రం చాలా ఘోరమైన క్రిమినల్ పనులు చేస్తూ ఉంటారు. ఎప్పుడూ కుట్రలు పన్నుతూ ఉంటారు.

**15)** ఈ గుంటనక్కలు వాళ్ళ తప్పుడు బోధ ద్వారా విశ్వాసులను కలవరపరచి, వారి మనుస్సులను చెరుపుతూ ఉంటారు. అ॥కార్య 15:24 **(సున్నతి పొంది, అన్యులను సున్నతి పొందమంటూ తప్పుడు బోధ చేయు యూదులైన గుంటనక్కలు)**. వీళ్ళు అపోస్తులుల ద్వారా అభిషేకం పొందినవారు కారు. స్వార్ధపరులు మోసగాండ్రైన పనివారై యుండి మంచి విశ్వాసులను చెరుపుతూ ఉంటారు. వీళ్ళ సువార్తే అది.

**16)** ఈ గుంటనక్కలు గొప్ప లింకు మాస్టార్లు (యోహాను 19:12) **(యూదులైన గుంటనక్కలు)**. ఎప్పుడూ ఏవో తప్పులు పట్టుకోవాలనీ, నేరాలు మోపాలనీ, వెతుకుతూ ఉంటారు (లూకా 11:53-54) వీళ్ళ పనే అది.

**17)**. ఈ గుంటనక్కలు కాపీ బోధ చేస్తుంటారు. (యిర్మీయా 23:10) **(హనన్యా అనే గుంటనక్క)** వీళ్ళు డూప్లికేట్ బోధకులు గనుక సత్యసంబందుల వద్ద యావె మాటలు దొంగిలిస్తూ ఉంటారు. పాటలు, మెస్సేజీలు, పత్రికలు దొంగిలిస్తూ వాళ్ళ నకిలీ సంఘాలలో అనుకరిస్తూ ఉంటారు. (అ॥కార్య 19:11-13) కాని దొరికిపడిపోతూ ఉంటారు **(స్కెవయను కుమారులు అనే గుంటనక్కలు)**. వీళ్ళు బోధకులు కాకుండానే బోధకులను అనుకరిస్తున్నారు.

**18)** ఈ గుంటనక్కలు ఎన్నో అబద్దములు చెపుతూ ఉంటారు. కాని ఒక దానికొకటి సరిపోవు. (మార్కు : 14:53-59).

**19)** ఈ గుంటనక్కలు ఒకరికి ఒకరు శత్రువులే అయినా సత్యమును ఖూనీ చేయడానికి స్నేహితులుగా కలిసిపోతారు. (లూకా 23:12). **(హేరోదు-పిలాతు అనే గుంటనక్కలు).** ఒకరికి ఒకరు శత్రువులు, ఇద్దరికీ అనేకమైన విషయములలో విభేదాలు ఉన్నాయి. కనపడని శత్రుత్వం ఉంది. అయినా యషువ మెస్సీయను చంపు కుట్రలో వీళ్ళిద్దరూ ఏకమైపోయి మిత్రులుగా మారిపోయారు. ఇది ఏమి మిత్రత్వము? దేనికొరకు ఈ మైత్రి?

**20)** ఈ గుంటనక్కలు తప్పుడు సిద్ధాంతములను బోధిస్తూ అమాయక విశ్వాసులను భ్రమపరుస్తూ ఉంటారు

(అ॥కార్య 15:1.) **(సున్నతి పొంది, అన్యులను సున్నతి పొందమంటూ తప్పుడు బోధ చేయు యూదులైన గుంటనక్కలు)**. ఇంకా ఏమి వ్రాయమంటారు? 25 సం॥రాల ఆత్మీయమైన జీవితంలో ఎన్నో గుంటనక్కలను చూసాను. విశ్వాసిలో ఈ గుంటనక్క ఆత్మ ప్రవేశించిందంటే సమాజంలో సమస్యలు తలెత్తుతాయి. గనుకనే **సమాజ కాపరులు ఈ గుంటనక్కలను కనిపెట్టి వాటిని పట్టుకుని పిలిష్తీయుల చేలల్లోకి తరిమివెయ్యాలి.** ఇవి అందుకే పనికివస్తాయి వాటి ద్వారా కూడా మనం సువార్త చెయ్యవచ్చు. మన సహోదరుడైన సంసోను వాటిని అందుకే ఉపయోగించాడు. న్యాయాధి 15:4,5 గుంటనక్కల మినిస్ట్రీలను గూర్చి, వాటి టాలెంట్స్‌ని గూర్చి మీకు వివరించడం జరిగింది. ఈ లక్షణాలను బట్టి వాటిని పట్టుకొని పిలిష్తీయుల చేలల్లోకి (సాతాను పొలాల్లోకి) తోలి, పూతపట్టిన మన ద్రాక్షతోటలను మనం కాపాడుకుందాం! మెస్సీయ మంచి వివేకముగల ఆత్మను మనకు దయచేయును గాక !

# ఇది శత్రువు చేసిన - చేస్తున్న - చేయబోయే పని - I

**అయ్యా, నీవు పొలములో మంచి విత్తనము విత్తితివి గదా, అందులో గురుగులెక్కడ నుండి వచ్చినవి అని అడిగిరి. – ఇది శత్రువు చేసిన పని అని అతడు వారితో చెప్పగా..................మత్తయి 13:27.**

- బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

శత్రువు ఎక్కడో మనిషిని కల్తీ చేస్తూ ఉంటుంది. ఎప్పుడైతే ఈ కల్తీ ఆత్మకు మనిషి లొంగిపోతాడో అక్కడ సాతాను కార్యం చేసుకుంటుంది. ఆత్మలో కల్తీ కలిసిపోతే పరమతండ్రి కొరకు పనిచేయవలసిన మనిషి సాతాను ఏజెంట్‌గా మారిపోతాడు. సాతానుకి స్వంత పొలం లేదు. అందుకే వాడు మెస్సీయ పొలంలో గురుగులు విత్తుకుంటున్నాడు. అందుకే గోధుమల మధ్య గురుగులు మొలుస్తున్నాయి; యధార్థవంతులుగా ఉండవలసిన వారు తంత్రములు నేర్చుకుంటున్నారు (ప్రసంగి 7:29), ద్రాక్షలు కాయవలసిన వారు కారుద్రాక్షలు కాస్తున్నారు (యెషయా 5:2), పాపం కనపడే వరకూ ఎంతో యదార్ధంగా కనబడి మోసగాళ్ళగా ఋజువుఅవుతున్నారు (యెహె 28:15), సత్య సువార్తలో ఉండవలసినవారు భిన్నమైన సువార్తకు తిరిగిపోతున్నారు (గలతీ 1:6), పరమతండ్రి. సేవకుల్ని వెంబడించడం మాని సాతాను సేవకుల్ని వెంబడిస్తున్నారు. (1రాజులు 12:31), సత్యాన్ని నమ్మడం మానేసి అబద్ధాలను నమ్ముతున్నారు (1రాజులు 22:22,23, 2 థెస్స 2:11, 12) భ్రష్టులవుతున్నారు, నాశనానికి పయనిస్తున్నారు.

అది పర్ణశాలల పండుగ సమయం. అందరూ ఎంతో సంతోషంతో పండుగ వాతావరణంలో ఆనందంగా ఉన్నారు. అది చూసి ఓర్వలేని సాతాను ఎంతో దూరం నుండి పండుగకు వస్తున్న ఇద్దరు విశ్వాసులను దారిలో ఆపి ఒక గొప్ప దుర్వార్త (షాకింగ్ బేడ్ న్యూస్) చెప్పింది. ఏమిటా బేడ్ న్యూస్ అంటారా! –"ఐజక్ వ్యభిచారం చేస్తూ పట్టుబడ్డాడు, దొరికిపోయాడు అందుకే మేము అతన్ని వదిలేసి వేరే మందిరమునకు వెళ్ళిపోతున్నాము. మీరు కూడా యిక అతని దగ్గరకు వెళ్ళక మా దగ్గరకు వచ్చేయండి". ఈ తప్పుడు మాట వినగానే ఆ ఇద్దరు విశ్వాసులు ఎంతో అప్‌సెట్ అయ్యిపోయి, నీరసపడిపోయి, మానసికమైన బాధకు గురయ్యిపోయి, చాలా వేదనతో......
అన్నా! ఏమిటిది? అని నన్ను అడిగారు.

ఇది శత్రువు చేసిన–చేస్తున్న–చేయబోయే పని. అతను విశ్వాసి కాదు సాతాను ఏజెంట్ అని చెప్పాను. ఇలాంటి షాకింగ్ బేడ్ న్యూస్ వినడం మీకు క్రొత్తమో గాని నాకు యిది చాలా పాత అనుభవమే. మొదట్లో నేనూ మీకు లాగే కంగారుపడి బాధపడేవాడ్ని. పరమతండ్రి చెప్పిన తర్వాత యిలాంటి సాతాను ఏజెంటు గాళ్ళు వెయ్యిమంది లేక పదివేలమంది, లేక ఊరు ఊరు ఏకమైనా నేనేమి భయపడను. ఇది దుర్వార్తే గాని సువార్త కాదు. ఇలాంటి దుర్వార్తలకు (కీర్తనలు112:7,8) యావె సేవకులు ఎవరూ కంగారు పడరు. సాతాను గాని, వాడి ఏజెంట్లు గాని సువార్త చెప్పి ప్రజలను రక్షించలేరు గాని ఇలాంటి దుర్వార్తలు చెప్పి కౌజుపిట్ట సంఘములు (యిర్మీయా 17:11) కడుతూ ఉంటారు. వాటి కోసం కంగారు పడవలసింది లేదు. అయినా సాతాను షాకింగ్ బేడ్ న్యూస్ చెప్పడంలో చాలా ఆరితేరిన కింగ్ కోబ్రా కదా! (యోబు 1:13–22, ఆది 37:31–35, ఆది 39:14–20, 11 సమూ 15–7–12)

అలాకాదు అన్నా! ఆ మాట బయట వాడెవడైనా చెప్పి ఉంటే బాధపడక పోయేవాడ్ని, ఒకనాడు మన సమాజములో ఉన్నవాడు, మీతో తిని, తిరగిన వాడే ఇలా అనడంతో మనసుకు చాలా బాధ అయ్యిపోయింది. చాలాసేపటి వరకూ ప్రాణాలకు వేదన కలిగిపోయింది. అని అన్నారు.

అయ్యో! నా ప్రియమైన సహోదరుడా, సహోదరీ, వారు నిన్నటివరకే మనవారు. నేడు వారు వేరొకరివారు. చెడు ప్రచారం చేయడాన్కి సాతాను బయట వాడ్ని ఉపయోగించడు. మన అనుకున్నవాడ్నే వాడుకుంటాడు. వాక్యంలో బలంగా లేకపోతే సాతానుడు రఫ్ ఆడేస్తాడు. తిరిగి మనం రఫ్ ఆడించామనుకో స్టప్ లేకుండా పఫ్ అయిపోతాడు. చూడు బ్రదర్ :

- ఆదామును పాడుచేయడాన్కి అవ్వమ్మను (తన భార్యను) ఉపయోగించుకున్నాడు............. ఆది 3:6
- మెస్సీయకూడా తిరిగి, తిని, త్రాగినవాడే ఆయనను తన్నడాన్కి మడిమ ఎత్తాడట............ కీర్తనలు 41:9
- మన కూడా ఉంటూ మనతో పాటలు పాడి, ప్రార్ధనలు చేసిన వాళ్లే మనకి శత్రువులు అవుతారు.కీర్తనలు 55:12–14
- మన దగ్గర నుండి బయటకు పోయినవారే మనగూర్చి చెడు ప్రచారం చేస్తారు............. అ॥కార్య 15:24.
- మనం పడిపోతే పళ్లు యికిలించాలని చూసే స్నేహితులు (శత్రువులు కారు) చాలామంది ఉంటారు..... యిర్మీయా 20:10
- మనల్ని ఏదో ఓదార్చుతున్నట్లు, మన దుఃఖములో పాలు పొందుతున్నట్లు నటిస్తూ, మనల్ని బాధపరిచే స్నేహితులు కూడా ఉంటారు.............................................................................. (యోబు 2:11, 42:7,8)
- యషువ మెస్సీయ కూడా ఉన్న ఇస్కరియోతు యూదాకి యషువ మెస్సీయ తిరిగిన స్థలాలు అన్నీ తెలుసు. కనుకనే ఆ స్థలం దగ్గరకే ఆయనను పట్టించడానికి రాణువవారిని తీసుకుని వచ్చాడు...................... యోహాను 18:12,

గనుక మీరేమి కంగారుపడకండి. సాతానుని ఎలా రఫ్ ఆడించాలో మీకు తెలియక పోవచ్చుగాని నేను 25 సం॥రాల నుండి చూస్తున్నాను. సాతాను ట్రిక్‌లు, నాటకాలు, రాజకీయం, మోసం, వాడి కుయుక్తి, కుట్ర, కుతంత్రాలు, తంత్రాలు, అన్నీ నాకు తెలుసు. వాడ్ని మన కాళ్ళక్రింద త్రొక్కే అధికారం పరమతండ్రి మనకు యిచ్చాడు...................... రోమా 16:20
ఏ సాతాను ఏజెంట్ మీతో అలా చెప్పాడో అతడ్ని నా యొదుటికి పిలిచి :
– నేను ఎవరితో వ్యభిచారం చేసానో? ఎవరు నన్ను పట్టుకునారో? ఋజువుపర్చమను. బైబిలు బోధించడం మానేస్తాను, యాజకుడిగా పుల్‌పిట్ కూడా ఎక్కను, జీవితంలో మందిరంలోనికే రాను. ఇది నా సవాల్. ఈ సవాల్‌కి అతడు నిలబడతాడేమో చూడమను అని అన్నాను. నేటివరకూ సమాధానంలేదు. అయితే అతను ఎందుకు ఆ విధంగా మీ మీద చెడు ప్రచారం చేస్తున్నాడు? అని అడిగారు. "సమాజమును వాళ్ళకి వ్రాసి ఇవ్వమని అడిగారు. అది కుదరదు, జరగని పని అని నేను ఖండితంగా చెప్పాను. అయితే మేము సమాజమునకు రాము అన్నారు. రాకపోతే పొండి అన్నాను. అంతే, బయటకు పోయారు. మరి ఈ విధమైన తప్పుడు ప్రచారం ఎందుకు చేస్తున్నారో అది మాత్రం నాకు తెలియదు అన్నాను." అయితే ఒకరిని కూలదోస్తేనే గాని వేరొకరు అందలం ఎక్కలేరు కదా! అలా వారు క్లిక్ అవ్వడం కోసం ఎదుటివారిపై బురద చల్లుతూ ఉంటారుఅసలు వాస్తవంగా చెప్పాలంటే ఎవరైనా ఒక బలమైన సేవకులు బలహీనపడి పడిపోయే పరిస్థితిలో ఉంటే మిగిలినవారు ఆ సేవకుల్ని బలపర్చడానికి చూడాలి. ఉదా:– మోషే చేతులు బలహీనపడి క్రిందికి పడిపోతున్నప్పుడు మోషే ప్రక్కన ఉన్న అహరోను హూరులు అతని చేతులు క్రిందకు జారకుండా ఆదుకున్నారు (నిర్గమ 17:11,12). కాని ఇప్పుడు యావె సేవకుల కూడా ఉండేవాళ్ళు ఎలా ఉన్నారంటే ఎంతో బలంగా ఉన్న సేవకుల్ని అమాంతంగా అగాధంలోనికి త్రోసివేసే దుర్మార్గుల్లా ఉన్నారు. అమాయక విశ్వాసుల్ని అబద్ధాలతో మోసంచూస్తూ, అన్యాయమైన నిందలు మోపుతూ, నిజమేదో–అబద్ధమేదో పరిశీలించకుండా తప్పుడు ఊహలు ఊహించుకుంటూ మందిరం దొంగిలించడాన్కి సాతాను కుట్రపన్నింది. వాడి ప్లేను రివర్స్ అవ్వడంతో ఎన్నో విధాల నన్ను అన్–పాపులర్ చెయ్యాలని ఇలా తప్పుడు ప్రచారాలు సాగిస్తున్నారు. అబద్దాలను ఎంతో చాకచక్యంగా నమ్మే అబద్ధికులకు (యెహె 13:19) అబద్దాలు చెపుతూ, పరమతండ్రి పనిని పాడుచేస్తూఉంటే నేను ఊరుకుంటానా? నన్ను, నా క్యారెక్టర్‌ను పరిశీలించిన న్యాయాధిపతి (ఒక పోలీస్ ఆఫీసర్) నాకు ఉన్నారు. ఆ న్యాయాధిపతి దగ్గర కూడా వీళ్ళు ఆడిన అబద్ధములు, చెప్పించిన అబద్ధములు, తప్పుడు సాక్షములు ఎందుకూ పనికి రాకుండా పోయాయి. అబద్ధ సాక్ష్యములు చెప్పించి నీతిగా ఉండేవారిపై నిందులు వేస్తే తోరా (ధర్మశాస్త్రం) ప్రకారం శిక్ష ఏమిటో ఈ తోరా చదివే భక్తులకు తెలుసా? ద్వితీ 19:16–19 ప్రకారం అనుభవించుకోక తప్పదు.

25 సం॥రాల నుండి సాతానుకీ–నాకు జరుగుతున్న పోరాటంలో సాతాను నాకూడా ఉన్నవారి ద్వారానే నాకు యిబ్బందులు కలుగచేసాడు గాని బయట వారి ద్వారా కాదు. ఎంతో నమ్మకస్తులుగా నా వద్దరకు వచ్చేవారు. నేను పరమతండ్రిని బట్టి అందరినీ ప్రేమించి, గౌరవిస్తూ ఉండేవాడిని. నేనేదో ఒక లీడర్‌గా గాని, లేక ఏదో పెద్ద గొప్పవ్యక్తిగా ఉండి మిగతావారిని నా క్రింద ఉంచుకుని జీవనం గడపలేదు. మెస్సీయ్య కోసం నన్ను నేను తగ్గించుకొని క్లీనర్‌లా కూడా పనిచేసాను. ఎవరిమీద కూడా నేను నా అధికార్ని ఎన్నడూ వినియోగించలేదు. యషువ మెస్సీయ ఎలాగైతే ప్రజలలోనే ఉండి, ప్రజలతోనే తిని, త్రాగుతూ జీవించాడో అలాగే జీవించాలని అందరితో కలిసి మెలిసి ఉన్నాను. అదే చాలామందికి ఈనాడు లోకువ అయ్యింది. నాకోసం నేను ఎవరినీ శిష్యులనుగా చేసుకోలేదు, లేక నాకు అభిమానులను నేను సంపాదించుకోలేదు. నేను ఎవరికి బోధించినా యషువ మెస్సీయకే శిష్యులనుగా చేయాలని (మత్తయి 28:19) ప్రయాసపడ్డానేగాని నన్ను వెంబడించుమని ఎవరినీ నేను కోరలేదు. నన్నే నమ్మండి, నాకూడానే రండి అని నేను ఎవరికీ బోధచెయ్యలేదు. కాని గిద్యోను మాదిరిగా (న్యాయాది 8:23). యావె ఏలుబడిలో ఉండమన్నానే గాని నేను ఏలుతాను, నా దగ్గరకు రండి, తర్వాత నా కుమారుడు మిమ్మును ఏలుతాడు అని ఎవరికీ నేను చెప్పలేదు. ఇక ముందు కూడా చెప్పను.

నేను ఎవరినో, నేను ఎందుకు యషువ మెస్సీయ ద్వారా పిలవబడ్డానో, నా పని ఏమిటో నాకు తెలుసు. అన్నిటినీ మించి "నేను నమ్మిన వానిని నేను ఎరుగుదును గనుక నేను సిగ్గుపరచబడను " అని ధైర్యంగా చెప్పగలను. పొగడ్తలకు పొంగిపోయేది లేదు. తిట్లకు కృంగిపోయేది లేదు. నాదంతా బేలెన్స్‌డ్ విశ్వాసం (2 కొరింథీ 6:7–10). ఎవరితోనూ పోల్చుకోను (2 కొరింథీ 10:12–16). గనుకనే ఆశావాదిగా జీవిస్తున్నాను.

రీసెంట్‌గా ఒక సం॥ము నుండి సాతానుతో నాకు చాలా ఘోరమైన యుద్ధం జరుగుతుంది. ఈ యుద్ధంలో సాతాను నన్ను చాలా విషయాలలో శోధించడం, బాధించడం మొదలెట్టింది. ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితులు నాకు కల్పించింది. ఇంతవరకూ బయట ఉన్న సాతాను మా సమాజములోనికి, మా గృహములోనికి ప్రవేశించి తన పనిచేయడం ప్రారంభించింది. మనశ్శాంతి లేని జీవితం నాకు కలిగించింది. ఎన్నో శోధనలు ఎదుర్కొని జయం పొందిన నేను, ఇది ఏదో గొప్ప శోధన అన్నట్లుగా భావించలేదు. చాలా లైట్‌గా తీసుకొని, నా పని నేను చేసుకుంటూ వెళ్తున్నాను.

ఒకరోజు సాతాను; నీ కుటుంబాన్ని సర్వనావనం చేస్తానని, నీవు నడిపిస్తున్న సమాజమును ముక్క ముక్కలు చేస్తానని మాట్లాడింది. పోయి నీ యిష్టం వచ్చినట్లు చేసుకోమన్నాను. నేను ఊహించని రీతిలో సాతాను ప్రేమ రూపంలో తన పని మొదలెట్టింది. ప్రేమ అనేది పరమతండ్రి మనకిచ్చిన గొప్ప వరం గనుక ఇదేమీ పెద్ద ప్రమాదకరమైన విషయం కాదనుకొని ప్రేమిస్తూనే వచ్చాను. నేను ఇంతవరకూ శత్రువులతోనే యుద్ధం చేస్తూవచ్చాను గాని స్నేహితులతో గాని, సహోదరులతో గాని యుద్ధం చేయలేదు. గనుక సహోదరులలో నుండిగాని, రక్తసంబంధులు, బంధు–మిత్రులలో నుండి గాని వచ్చే సాతానుగాని నేను గమనించకోలేదు.
–రాజైన దావీదు బయటదైన తెకోవ స్త్రీని కనిపెట్టినంత తొందరగా (2సమూ 14:1+18–21) తన కుమారుడైన అమ్నోనును (2సమూ 13:1–21), అబ్షాలోమును (11సమూ 15:7–12) కనిపెట్టలేకపోయాడు.
ఇంట్లోవాళ్ళు, రక్తసంబంధులు మోసం చేస్తారా అని అనుకున్నాడు గాని, వాళ్ళే యింతగా నటిస్తారని తనపై కుట్రచేస్తారని దావీదు తలంచలేదు. అటులనే నేను ఎవరినైతే నా స్వంతం అనుకొని ప్రేమిస్తున్నానో, వారే నాకు శత్రువులు అవ్వుతారని కలలో కూడా నేను ఊహించలేదు. వారందరూ యషువ మెస్సీయ బిడ్డలేగదా! వారినెందుకు అనుమానించాలి? అని అనుకున్నానే గాని, వారిని పరిశీలించలేదు. ఆ పొరపాటును ఆధారం చేసుకొని సాతాను నన్ను చిక్కులలో పడవేసింది. ఒకరి మీద ఒకరికి పొసగని ఆత్మద్వారా అందరూ ప్రేరేపించబడి పోతున్నారు. ఒకరిమాట వేరొకరికి అతకడం లేదు. ఈలోగా ఎవరికి వారే నీతిమంతులుగా ఎవరి స్వార్ధాన్ని వారు చూసుకుంటూ అందరూ సాతాను ఆత్మకు లోబడిపోయారు. దూషణలు, ప్రాణాపాయ పరిస్థితులు, బెదిరింపులు, మనశ్శాంతి లేకపోవడం, చికాకులు మొ॥నవి. తాండవం చేయడం మొదలైనవి. దీనికి పరిష్కారం ఎంత వెతికినా దొరకడం లేదు. ప్రతీవారి యొక్క గురి నా మీదే. అందుకే నేనే పరమతండ్రి సన్నిధికి వచ్చి, ముందుగా నా తప్పిదమును ఒప్పుకొని, నా సమస్యకు పరిష్కారం చూపించమని ప్రార్ధన ద్వారా ప్రాధేయపడ్డాను. నా ప్రార్ధనకు సమాధానం ఆయన ఇచ్చాడు. దాని మీద నేను బేస్ అయ్యిపోయి (కీర్తనలు 125:1–3, మత్తయి 7:24–25) సాతానుని అణిచివేయ సిద్దపడ్డాను. ఎక్కడెక్కడ సాతాను ప్రభావం పనిచేస్తుందో అక్కడక్కడ వాటిని కట్‌చేస్తూ వచ్చాను. అంతే దాని ప్రభావం అణిచివేయబడుతుండగా, వేరొక ప్రదేశం నుండి వేరొకరికి ద్వారా వేరొక సమస్యను ఎత్తి తీసుకొని వస్తూ ఉండెడిది. అలా చాలా సమస్యల అనంతరం దాని ప్రభావము తగ్గింది. సాతాను ఓడిపోయింది. మనుష్యుల గుణగణాలు అర్థం అయ్యినవి. విశ్వాసులు (విశ్వాసఘాతకులు) తేలిపోయారు.

– శోధనగాని, సమస్యలు గాని రానంతసేపూ అందరూ చాలా చక్కగా ఎంతో మంచిగా కనిపిస్తారు. నిజమైన వారెవరో, నకిలీగాళ్లు ఎవరో అప్పుడే తేలుతుంది. అలా నమ్మినవారే నమ్మక ద్రోహులై వారి వారి బుద్ధులు (లోన దాగి ఉన్న నిజస్వరూపములు) క్రియల ద్వారా బయట పెట్టుకుని దూరమయ్యారు. అన్యులకన్నా హీనంగా ప్రవర్తించారు. ముఖం ఎదుట ఒకమాట, ముఖం వెనుక వేరొక మాట మాట్లాడుతూ గొప్పగా నటించారు. ఎంతో అల్లరి చేసి ఎవరు సాధించుకోవలసింది వారు సాధించుకున్నారు. వారు సత్య సంబంధులని ఋజువు చేసుకోవడం కోసం, ఎదుటివారిపై ఎలాంటి అబండాలు వేయడానికే వెనుకాడలేదు.ఆఖరికి సంసారాలు పణంగా పెట్టి బురదచల్లడాన్కి కూడా వెనుకాడలేదు. సాతాను ఆఖరి అస్త్రమైన "మరణం" అనే భయంకరమైన బెదిరింపుతో బెదిరించడం మొదలెట్టారు, ఆత్మహత్యలు చేసుకుంటామని బెదిరించి వాళ్ళు కోరిన కోరికలు నెరవేర్చుకోవడాన్కి చూసారు. అదీ ఫలించక పోవడంతో సిగ్గుపడి బయటకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇందులో ఎవరిపాత్ర వారు ఎంతో చక్కగా పోషించారు. అందరూ నీతిమంతులే; ఎటొచ్చీ నేనొక్కడినే చెడ్డవాడినని ఋజువు చేయప్రయాసపడ్డారు. అది వారి వలన జరుగలేదు. చెడు ప్రచారం చేస్తూ నావారి వద్దనే చందాలు వసూలు చేసుకొని స్వంత కుంపటి ప్రారంభించారు. నాతో ఎంతోమంచిగా ఉండేవారికి నాపై చెడుచెప్పి వారి వైపు మళ్ళించుకోవడాన్కి వారి శక్తి–యుక్తులన్నీ ఉపయోగించారు. భారమైన నేరములు మోపారు కాని వాటిని పోలీస్ స్టేషన్‌లో ఋజువు చేయలేకపోయారు. కుటుంబంలోని యజమాని దగ్గర నుండి, భార్య, పిల్లలతో సహా చెడు చెప్పుకుని తిరిగారు. అబద్దాలను నమ్మే అబద్దికులు వాటిని నమ్మి నాకు దూరం అయ్యారు. సత్యసంబంధులు పరిశీలించి నన్ను బలపరిచారు. అలా సాతాను మరొకసారి నాపై తన పంజా విసిరింది.

– ఈ 25 సం॥రాల సేవా అనుభవంలో యిలాంటి పెద్ద శోధన ఎదుర్కోవడం ఇది నాల్గవసారి. సాతాను ఎప్పుడూ నాకు వ్యతిరేకంగా "స్త్రీ" ని మాత్రమే వాడింది ఏ ఆయుధాన్నైతే సాతాను నా మీద ప్రయోగిస్తాదో, అదే ఆయుధంతో త్రిప్పికొట్టడం నాకున్నా అలవాటు. గనుకనే ఏ " స్త్రీ " నైతే అది అల్లరి చేస్తూవచ్చిందో, అదే " స్త్రీ " తో సాతాను తలను చితక త్రొక్కే ఆధారాలు సంపాదించి అణిచివేసాను.

– ఒక యావె సేవకుడ్ని అల్లరి చేయడాన్కి సాతాను వాళ్ళ కుటుంబాన్ని కూడా సాక్షులుగా ఎంచుకుంటుందా? ఎంచుకోవాలని కూడా చూస్తాది. ఒక బలమైన వ్యక్తిని బంధించాలంటే, అతని బలహీనతలు ముందు తెలుసుకోవాలి. సహజంగా మగవాని (యజమాని) బలహీనత యజమానురాలికి (భార్యకే) తెలుస్థాయి. గనుక భార్య ద్వారానే శోధించబడాలి, లేక పట్టుకోవాలి. ఇది సాతాను ట్రిక్. ఏదేను తోటలో ఆదాము

లేనప్పుడే అవ్వమ్మను లొంగదీసింది. ఇప్పుడూ అదే బాణి గనుక సాతాను భర్తలను భార్యల ద్వారానే లొగదీయప్రయత్నస్థాది. చాలామంది దైవసేవకులు వాళ్ళ కుటుంబాలలో వారి భార్యలతోను, పిల్లలతోను నరకయాతన అనుభవిస్తూ ఉంటారు. కడుపుచింపుకుంటే కాళ్ళ మీద పడుతుందని గ్రహించి చావలేక, బ్రతకలేక చస్తూ బ్రతుకుతూ ఉంటారు. ఆత్మను ఆర్పుకుని వేషదారుల్లా జీవిస్తూఉంటారు. అంత బాధపడాల్సిన పనిలేదు. నిజమైన దైవసేకునికి భార్య గాని పిల్లలు గాని సపోర్టుచేయలేక పోయినా తన భక్తికి వాళ్ళేమీ అడ్డుకాదు. ఆఖరికి భార్యగాని, పిల్లలుగాని, శత్రువులుగా మారినా బాధపడాల్సింది అసలే ఉండదు. ఇవన్నీ మనకంటే ముందు ఉన్న భక్తులు అనుభవించినవే; ఇవి మనకే క్రొత్తగా రావడంలేదు. ఇవేవీ గొప్ప రహస్యమైన విషయాలు కూడా కావు.

బైబిల్లో కొంతమంది దైవసేవకులకి వాళ్ళ కుటుంబాలు సపోర్టు చేసినవి, మరి కొంతమందికి దైవసేవకులకి వాళ్ళ కుటుంబాలు సపోర్టు చేయలేదు. అలాగని వాళ్ళు భక్తిహీనులుగా మారిపోలేదు. కేవలం కుటుంబయజమాని యొక్క భక్తుని బట్టి వాళ్ళ కుటుంబాలు రక్షించబడ్డాయి.

– **యెహోషువ**, నేనును నా యింటివారును (యెహోషువ 24:15) అని అంటున్నాడు.

– **యెషయా**; ఇదిగో నేనును యావె నాకిచ్చిన పిల్లలును (యెషయా 8:18) అని అంటున్నాడు.

**అయితే వీరి కుటుంబాలను భిన్నంగా యితర భక్తుల కుటుంబాలు ఉన్నాయి.**

– లోతు యొక్క కుటుంబం లోతు మాటలు వినలేదు వారు లోతును వెంబడించలేదు (ఆది. 19:12–29).

– ప్రవక్తయైన హోషేయ భార్య, పిల్లలు హోషేయను వెంబడించలేదు (హోషేయ 2:3,4)

– అటులనే ఎంతో గొప్ప నీతిమంతుడును, ప్రవక్తయునైన సమూయేలు కుమారులు (1సమూ 8:5) సమూయేలును వెంబడించలేదు.

– యాజకుడైన ఏలీ కుమారులు ఏలీ మాట వినలేదు (–సమూ 2:22–25)

– రాజైన దావీదు యొక్క పిల్లలు దావీదు మాట వినలేదు (–సమూ 30:6). అయినంత మాత్రాన వాళ్ళందరూ పరమతండ్రిని వదిలేసుకున్నారా? విశ్వాసజీవితంలో భ్రష్టులైపోయారా? కాలేదే,

చాలామంది వాక్యమెరుగని విశ్వాసులు ఏమనుకుంటారంటే పాస్టరు గారంటే దేవుడని, పాస్టరమ్మగారు అంటే దేవతనీ, వారి బిడ్డలు దేవదూతల్లా ఉంటారని, ఉండాలనీ ఆశిస్తారు. అలాంటి ఆలోచన వాక్యమునకు వ్యతిరేకమైనదని వాక్యం వివరిస్తుంది.

బైబిల్లో కొన్ని సందర్భాలలో నీతిగలవారు ఒక్కరు ఉంటే మిగతావారిని పరమతండ్రి రక్షించాడు.

ఉదా:– నోవాహు (ఆది 7:1) యావె – ఈతరము వారిలో నీవే నా యెదుట నీతిమంతుడవై యుండుట చూచితిని గనుక నీవును నీ యింటివారును ఓడలో ప్రవేశించుడి. (ఇక్కడ కేవలం నోవాహును మాత్రమే " నీవే నా యెదుట నీతిమంతుడవై యుండుట చూచితిని" అని అంటున్నాడే గాని, నీ భార్య చాలా నీతిమంతురాలు, నీ కుమారులు, నీ కోడండ్రు ఇంకా నీతిమంతులు అని అనడంలేదు; అయినా నోవాహు నీతిని బట్టి వారందరినీ రక్షించాడు. – రాహాబను వేశ్య ( యెహోషువ 6:17, 22–25; హెబ్రీ 11:31, యాకోబు 2:25) కేవలం రాహాబను వేశ్య ఇశ్రాయేలు ప్రజలకు చేసిన మేలునుబట్టి తన వారినందరినీ రక్షించుకుంది.

–అబ్రహాము, ఇస్సాకు, యాకోబులను బట్టి పరమతండ్రి నేటికినీ ఇశ్రాయేలు–యూదా జనాంగములను కాపాడుచున్నాడు.

– అబ్రహామును బట్టి లోతును (ఆది 18:23–33, 19:29), మోషేను బట్టి జనాంగమును (నిర్గమ 32:10–14), యిర్మీయాను బట్టి ప్రజలను (యిర్మీయా 9:1), యోబును బట్టి వారి కుమారులను/కుమార్తెలను (యోబు 1:5), సౌలును బట్టి ఒనేసిమును (ఫిలేమోను 1:18,19), విశ్వాసియైన భర్తను బట్టి అవిశ్వాసియైన భార్యను (కొరింథీ 7:1), విశ్వాసియైన భార్యను బట్టి అవిశ్వాసియైన భర్తను (1కొరింథీ 7:14), హాగరును బట్టి ఇస్మాయేలును (ఆది 21:14–19), ద్రాక్షతోట యజమానిని బట్టి అంజూరపు చెట్టును (లూకా 13:6–9), నోవాహును బట్టి అతని కుటుంబాన్ని (ఆది 7:1), రాహాబును బట్టి ఆమె వారినందినీ (యెహోషువ 6:17), మన ముఖము ఎరుగని భక్తులు మనకొరకు చేయుచున్న ప్రార్ధనలను బట్టి (కొలస్సీ 4:12) ఒకరికొకరు ఒకరు విజ్ఞాపన చేయడమును బట్టి (రోమా 8:26, 27), యావె జనులు చేసే విజ్ఞాపనను బట్టి విశ్వాసులు (1తిమోతి 4:16), మెస్సీయ చేయు విజ్ఞాపనను బట్టి లోకములో ఉన్న మనమంతా (హెబ్రీ 7:23–25), వేరును బట్టి కొమ్మలు (రోమా 11:16), పులిసిన కొంచెం పిండినిబట్టి ముద్దంతా పులవడం, శిష్యుల విజ్ఞాపనను బట్టి సమాజమందిరం కట్టించిన వ్యక్తి (లూకా 7:5–7) రక్షించబడుచున్నారు లేదా కాపాడబడుచున్నారు. లేదా సహాయం పొందబడుచున్నారు. ఇలా చాలామంది ఉన్నారు. గనుక అందరూ భక్తిపరులైతేనే అందరూ కాపాడబడుచున్నారనుకోవడం భ్రమ మాత్రమే అవుతుంది.

ఇశ్రాయేలీయులను చంపుతానని యావె అనినప్పుడు మోషే ఇశ్రాయేలీయులకు – యావెకును మధ్య నిలవబడి వారిని చంపకూడా అపుచేసాడు. అటులనే అనేకమంది కోసం నీతిగల భక్తులు నిలబడి శాపం రాకుండా కాపాడుచున్నారు. ప్రజల దుర్మార్గం మరీ విపరీతం అయ్యిపోతే, మోషేగాని, సమూయేలుగాని, నిలబడినా అంగీకరించబడరు. (యిర్మీయా 15:1,2) రాహాబను వేశ్య తనవారినందరినీ రక్షించుకున్నట్లుగా, లోతు తన వారినందరినీ రక్షించుకోలేకపోయాడు. (ఆది 19:12–29). గనుక భక్తి అనేది ఎలాగైనా ఉండొచ్చు. పరిస్థితులు ప్రభావమును బట్టి మారవచ్చు. కొంతమందికి భక్తి యిబ్బందులలో ధైర్యం పుట్టిస్తే (యోబు 4:6). మరికొంతమందికి భక్తి ఇబ్బందులలో మంచులా కరిగిపోవచ్చును (హోషేయ 6:4). భర్త భక్తి ద్వారా భార్య రక్షించబడవచ్చును; లేదా భార్య భక్తి ద్వారా భర్త రక్షించబడవచ్చును. అదీ సాధ్యం కాకపోతే ఎవరికి వారే వేరై పోవచ్చును. (1కొరంథీ 7:12–17). గనుక భక్తి అనేది వ్యక్తిగతం మీద ఆధారపడివుంటుంది. ఒకరి భక్తి వేరొకరికి అబ్బాలనేమీ లేదు, అలాగని అబ్బకూడదనీ లేదు. (2 తిమోతి 1:5)

– యోబు, లోతు, హోషేయ మొ॥గు వారు తమ కుటుంబాలను వదులుకొని భక్తి చేసారు. హబక్కూకు, యోబు, మీకా అయితే నష్టాలు వస్తున్నా యావె కొరకే ఎదురుచూసారు. అది వారికీ–పరమమతండ్రికి ఉన్న సంబంధ బాంధవ్యాన్ని బట్టి జరుగుతున్న విషయాలు:

– కొంతమంది భక్తులైతే, హానోకు, నోవాహు, యెషయా, యెహోషువా మొ॥గు వారు వారి కుటుంబాలతో సహా పరమతండ్రియైన యావెను సేవించారు, సంతోషంగా జీవించారు.

బైబిలు రెండంచుల ఖడ్గం. కేవలం మేలు కలుగుతుంటే సంతోషించి భక్తి చేసే యోబులాంటి భార్యలు (విశ్వాసులు) ఎంతోమంది ఉంటే, కీడు సమయాల్లో కూడా సంతోషించి భక్తి చేసే యోబులాంటి వారు (విశ్వాసులు) కూడా ఉంటారు. యోబు మీద ఏదో ఎగిరిన ఫ్రెండ్స్ (స్నేహితులు) వాస్తవానికి వారు ఫ్రెండ్స్ కాదు. ఫియండ్స్ (ఫియండ్స్ అంటే దయ్యాలు, పిచాచులు). పరమతండ్రియైన యావె ద్వారా గద్దించబడ్డారు. (యోబు 42:7–10). ప్రతీదానికి కాలం చెపుతాది. భక్తిహీనులు పెద్ద గొప్ప భక్తి పరుల్లా నటిస్తూ ప్రయాసపడిపోతూ ఆయాసపడతారు. కాని పరమతండ్రి బిడ్డలు వివేకముతో ఆయన తీర్పుకు ఎదురుచూసి సంతోషిస్తారు. కష్ట సమయాల్లోనూ, వేదన, శోదన సమయాల్లోనూ భక్తులు పరమతండ్రియైన యావెను ఆశ్రయించి, ఆయన మాటకోసం, ఆయన చూపించే మార్గం కోసం ఎదురుచూస్తారు కాని వాళ్ళకు వాళ్ళు స్వంత నిర్ణయాలు తీసుకొని ఆటలు ఆడరు. సత్యసంబంధులు అబద్దాలను నమ్మరు. అబద్దికులు సత్యాన్ని నమ్మరు. సత్యమనునది ఎప్పుడూ ఎంతో దూరంగాను, లోతుగాను ఉంటుంది (ప్రసంగి 7:24) అబద్దాన్ని నమ్మినంత తొందరగా సత్యాన్ని నమ్మలేరు. అబద్దం అనేది రూపాయి కాగితాల్లాంటిది. వెంటనే మారిపోతూ ఉంటుంది. సత్యం బంగారం లాంటిది, దానిని గీటు రాయి మీద పరిశీలిస్తేనే గాని మారదు. రూపాయితో చాలా తొందరగా వ్యాపారం (ట్రాన్స్ యాక్షన్) చెయ్యొచ్చుగాని, బంగారంతో తొందరగా ట్రాన్స్‌యాక్షన్ చెయ్యలేము. సమయం నిర్ణయించే వరకూ ఓపికతో ఎదురుచూడాలి. అగ్నిలో పెడితే రూపాయి కాగితాలు (అబద్దాలు) మాడి మసైపోతాయి, అదే బంగారం (సత్యం) మేమిమిగలదై బయటకు వస్తుంది. అదే అబద్దికులకు, సత్యవంతులకు ఉన్న తేడా.కాలం మాత్రమే దానిని ఋజువు చేస్తుంది.

– నేను 1982–84 లో బైబిలు కాలేజీలో ఉన్నాను. 1984 నుండి నేటివరకూ పరిచర్యలో ఉన్నాను. షుమారు 25 సం॥ల పైబడినది. ఎంతోమంది మోసగాళ్ళను చూసాను. నేను తింగరివాడనై అందరినీ నమ్మెడివాడను. ఎందుకంటే పరమతండ్రి బిడ్డలు గదా! అబద్దం ఆడరు, మోసం చెయ్యరు, చాలా నీతిగా ఉంటారు. మాటకు కట్టుబడి ఉంటారు. అని అనుకొని అందర్నీ నమ్మేవాడిని. అందుకే చాలా కాలం వారి ద్వారా మోసపోయాను. తర్వాత తర్వాత అర్ధం అయ్యింది. దేవుని ప్రజలు అని చెప్పుకునే వారిలో ఎంత మోసం ఉందో అనెడిది. మోసపోతూ, మోసపోతూ ఒక్కొక్కరిని ఒక్కొక్కరిని పరీక్షించుకుంటూ వచ్చాను. అప్పుడు అర్ధం అయ్యింది క్రిష్టియానిటీ అంతా ఒక పెద్ద డ్రామా అని, క్రైస్తవులు అంటేనే మహా అబద్దకులని, అబద్దాలను నమ్మేవారని, అబద్దాలను బోధించేవారని, అబద్దాలను వినేవారని; (అందరూ కాదులెండి నూటికి 99% మాత్రం అబద్దికులే). అప్పటి నుండే వారిని, వారి బోధలను నమ్మడం మానేసాను.

తరువాత బైబిలు పరమైన సత్యములు తెల్సుకునే పనిలో "మేము బోధించేది సత్యము, మేము వాక్యప్రకారంగా నడుస్తున్నాము" అని చెప్పే వారిని చూసాను. వారు కూడా అసత్యసంబంధులుకన్న నీచంగా ఉన్నారు. వీరిలోనూ నాకు నీతి, నిజాయితీ, కనిపించలేదు. ఎంతో భక్తిపరులుగాను, సత్యవంతులుగాను కబుర్లు చెప్పినవారు సహితం అబద్దాలనునమ్మడం, వాటిని ప్రచారం చేయడం చూసాక చాలా బాధ అనిపించింది. ఎంతో గొప్ప ఆత్మీయులుగా జీవించువారు సహితం అబద్దాలను నమ్మడం నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది. పరిశుద్ధాత్మ పొందామని చెప్పినవారు సహితం తప్పుడు మాటలకే విలువ యిచ్చి సత్యాన్ని ఖూనీ చేయడం చూచి చాలా బాధ కలిగింది. ఎంతో గొప్ప భక్తి చేస్తున్నామని చెపుతూ ఎందుకు యిలా నీచంగా ప్రవర్తిస్తున్నారో నాకు అర్ధం కాలేదు. అప్పుడు నేను యిలాంటి విషయాల నిమిత్తం ప్రార్ధనచేసి పరమతండ్రి దగ్గర విచారణ చేయగా; నాకు తెలిసిన విషయం ఏమంటే, మనుష్యుల పై రూపంగాని, లేక వారి వేషదారణ మాటలు గాని చూడకూడదు. కాని వారి క్రియలు ఎలా ఉన్ననో అవే చూడాలని వాక్యం ద్వారా కనుగొన్నాను. మత్తయి 7:15–23, తీతు 1:16.

అప్పటినుండి ఎంత గొప్పభక్తి చేస్తున్నారు? ఎంత చక్కగా పాటలు పాడుతున్నారు? ఎంతచక్కగా ప్రసంగములు చేస్తున్నారు? ఎన్నిరోజులు ఉపవాసం ఉంటున్నారు? ఎంత చక్కగా నడిపిసున్నారు? అనేది కాదు గాని వాళ్ళ క్రియలు ఎలాంటివో అవే చూడడం, వాటని బట్టే వారిని జమకట్టుకోవడం నేర్చుకున్నాను. అప్పుడు నా ఆవేదన తీరిపోయింది. 25 సం॥రాల నుండి నన్ను మోసం చేస్తూ వచ్చింది. పరమతండ్రిని నమ్మాము అని చెప్పిన వ్యక్తులే; నా పట్ల నీచంగా ప్రవర్తించింది, నన్ను అల్లరి పాలు చేసింది. పరమతండ్రిని ఎరిగామని చెప్పిన వారే; అబద్దాలు, మాయ, మోసం, ఈర్ష్య, ద్వేషం, అసూయ మొ॥గు పనికిమాలిన బుద్ధులన్నీ విశ్వాసులలోనే నేను చూసాను. **అందరూ ఆయన ప్రజలే: ఆయన ప్రజలను గూర్చి ఆయన చెపుతున్న సాక్ష్యములే ఒకసారి చూద్దామా! చూడండి ఆయన ప్రజలని చెప్పబడేవారు, చెప్పుకునేవారు ఎలా ఉన్నారో?**

– నా ప్రజలు దారితప్పిన గొఱ్ఱెల వలె ఉన్నారు.................................... యిర్మీయా 50:6

– నా ప్రజలు దొంగలు, ద్రోహులైయున్నారు.......................................యిర్మీయా

– నా ప్రజలు అబద్దపు మాటలు అంగీకరించువారు.............................. యెహెజ్కేలు 13:19

– నా ప్రజలు నా మాట విననివారు..................................................యిర్మీయా 7:24

– నా ప్రజలు గొప్ప నటనాపరులు................................................... యెహెజ్కేలు 33:31–34

– నా ప్రజలు సిగ్గుమాలినవారు......................................................యెహెజ్కేలు 3:7

– నా ప్రజలు నన్ను ఎరుగనివారు................................................... యెషయా 5:13

– నా ప్రజలు కఠినహృదయులు....................................................... యెహెజ్కేలు 3:7

– నా ప్రజలు మంసాపేక్షకులు (తిండిబోతులు)..........................................

– నా ప్రజలు యాజకులతో జగడమాడువారు.......................................... హోషేయ 4:4

– నా ప్రజలు జ్ఞానములేనివారు ..................................................... హోషేయ 4:6

– నా ప్రజలు క్రియలలో అసహ్యులు, అవిధేయులు.................................తీతు 1:16

– నా ప్రజలు విశ్వాసఘాతకులు...................................................... హోషేయ 5:7

– నా ప్రజలు పాశములు వేయువారు................................................. యెహెజ్కేలు 3:24

– నా ప్రజలు తిరుగుబాటు చేయువారు.............................................. యెహెజ్కేలు 3:25

– నా ప్రజలు కఠినమైన ముఖము కలిగినవారు....................................... యెహెజ్కేలు 3:8

– నా ప్రజలు మాటలతోను, ముఖములతోను భయపెట్టువారు........................యెహెజ్కేలు 2:6

– నా ప్రజలు దుష్టులు, బోనులు పెట్టువారు........................................యిర్మీయా 5:26

– నా ప్రజలు తొట్రిల్లు జనాంగము..................................................యిర్మీయా 6:15

– నా ప్రజలు బహు ద్రోహులు, కొండెగాండ్రు.........................................యిర్మీయా 6:28

– నా ప్రజలు పెంచబడి, గొప్పచేయబడి తిరుగుబడువారు...............................యెషయా 1:2

ఇలా లేఖనములలో చూస్తే ఆయన ప్రజల గురించి ఆయన ఎంత చక్కగా చెప్పాడో అర్ధమవుతుంది కదా! అందరూ ఆయన ప్రజలే, ఆయన నామమును ధరించినవారే. వారే క్రియలలో సాతాను సంబంధులు.

నీతి, నిజస్థితి లేని మోసగాళ్లను చూసాను. కొన్ని సం॥రాల క్రిందట వయస్సులో ఎంతో పెద్దవ్యక్తి, నాతో సహవాసం కోరివచ్చాడు. వయస్సులో పెద్దవాడని తండ్రిలా భావించి నేను ఎంతో గౌరవించాను. కాని అతను నాపట్ల చేసిన మోసం ఇంత అంతకాదు. నాతో కలిసి సువార్త చేస్తూ, నా వారినందరినీ తనవైపు లాక్కుని కౌజు పిట్ట సంఘం (యిర్మీయా 17:11) కట్టాడు. విశ్వాసులు ఎంత బుద్ధిహీనులంటే వివరించి చెప్పలేను. వాక్యం చెప్పినట్లు వాడు సగములోనే దానిని వదిలి పెట్టవలసి వచ్చింది. నామరూపములు లేకుండా నాశనం అయ్యాడు. విశ్వాసులు భ్రష్టులు అయ్యారు. ఇతడు నాతో సువార్త సేవలో అనేకమైన ప్రదేశములు తిరిగి నాకు సంబంధించిన విషయాలన్నీ నా వెనుక సేకరించి నేను లేని సమయములలో వాళ్ళతో సంబంధాలు పెట్టుకొని నా యెదుట ఒక రకంగాను నా వెనుక వేరొకరకంగాను ఉంటుండేవాడు. అది నాకు తెలుసు. అయినా పెద్దవాడని నేను మౌనంగా ఉండేవాడిని. తర్వాత కొంతకాలం అయ్యాక నా నుండి వేరైపోవాలని తలంచి తన నిజస్వరూపమును బయటపెడుతూ వచ్చాడు. ఈ పిచ్చివాడు సాతానుకు లోబడి సువార్త చేసి ఆత్మలను రక్షించలేక నా ద్వారా రక్షించబడిన ఆత్మలను జాగ్రత్తగా తన వలలో వేసుకుంటూ చెడు చెప్పుకుంటూ తిరిగేవాడు. వాస్తవానికి ఇతనికి పిలుపు లేదు సేవాభారం లేదు తర్వాత ఉద్యోగానికి వెళ్ళిపోయాడు. అబద్దాలను నమ్మి అతనిని వెంబడించిన విశ్వాసులు భ్రష్టులై మరలా తిరిగి నాదగ్గరకు వచ్చారు. ఇలాంటి రకాలను అనేకమందిని ఈ 25 సం॥రాల సేవా అనుభవంలో చూసాను. ఇలాంటివాళ్ళు పరమతండ్రి పనిని పాడుచేయడానికి తప్ప వేరే దేనికీ పనికిరారు.

కొన్ని సం॥రాల పోయాక ఇంకొకడు అదే పని చేసాడు. నేను ఎప్పుడు అడిగానా; నేను పరమతండ్రి పనిచేయనండి, నాకు పిలుపులేదండి, ఆయన నన్ను పిలవకుండా నేను యాజకుడ్ని కాలేనండి అంటూనే సంఘాన్ని దోచి సమాజకాపరి అయ్యాడు. పైకి ఎంతో మౌనంగా ఎంతమంచిగా ఉండేవాడంటే అంతమంచిగా ఉండేవాడు. తడిగుడ్డతో గొంతుక కోసే రకంకన్నా హీనంగా ప్రవర్తించాడు. అసలు నీతి, నిజాయితీ లేదు. ఇంత విశ్వాసఘాతకుల్ని , నమ్మక ద్రోహుల్ని అన్యులలో కూడా చూడలేము. వీళ్ళంతా పరమతండ్రి బిడ్డలు? వాళ్ళ స్వార్ధం కోసం చాలా చక్కగా అబద్దాలు మాట్లాడగలరు? వాటిని నమ్మించగలరు. అంత గొప్ప టాలెంట్ కలిగివుంటారు (యూదా 13:19,20) ఎదురుగూండా ఏమి మాట్లాడరు. చాలా మౌనంగా ఉంటారు. మోసగాళ్ళు మౌనంగానే ఉంటారని వాక్యం చెపుతుంది. సుంచల్లాగ ఉండి సంచులు తెగ్గొట్టడం అంటే ఇదే; అయ్యో! ఆయన దగ్గర తిన్నాము, త్రాగాము, ఆయనతో సువార్తలో తిరిగాము, ఆయన విశ్వాసులను యిలా మోసంచేసి తీసుకెళ్ళడం మంచికాదేమో అనే యింగితజ్ఞానం కూడా ఉండదా? నన్ను పరమతండ్రి పిలవలేదు. నాకు ఆ పని అప్పగించలేదు. అసలు యింత ద్రోహమైన పని నేనెందుకు చేసాను; లేక చేస్తున్నాను? అనే ఆలోచన కూడా రాదా? నేను చేస్తున్నదంతా న్యాయవిరోధమైన పని (యిర్మీయా 17:11).అని అంతరాత్మ బోధించడం లేదా? మోసగాళ్ళకు బోధించదు. అందువలనే చాలామంది మోసగాళ్ళు నాలుగురోజులు పాస్టరుతో తిరిగి ఐదవరోజు వీరే పాస్టర్లుగా అవతారాలు ఎత్తేస్తారు. ఇదంతా కేవలం దేనికోసం? పదవీ కాంక్ష, దశమభాగములు, కానుకల కోసమే గదా! డబ్బుకోసం, స్వార్ధం కోసం, పరమతండ్రి సమాజములను విడగొట్టే వీరు నీతిపరులా? లేక నిజాయితీపరులా? ఎదుటివారిపై నిందలుమోపేసి, (నిజమేదో, అబద్దమేదో తెలియకుండా) వాళ్ళని మోసగించడం పరమతండ్రి చేసే పనియేనా? ఎదుటివారి ఆస్తులు కావాలా? ఎదుటివారి విశ్వాసులు కావాలా? ఏమి! మీకు మీరు సంపాదించుకోలేరా? ఏమి సిగ్గుమాలిన జీవితం ఇది? నీవు వాక్యం బోధించావా? బాప్తిస్మం యిచ్చావా? రొట్టె ద్రాక్షారసం యిచ్చావా?

వాళ్ళకోసం నీవేమైనా కష్టపడ్డావా? లేక వాళ్ళని పరమతండ్రి నీకు యిచ్చాడా? నీవుచేసినదిదొంగపనికాదా?(యోహాను1) నీలో ఉన్నది సాతాను ఆత్మకాదా? అని అడిగితే ఏముంటుంది సమాధానం?- విశ్వాసులు కూడా నీతి, నిజాయితీ లేనివారు. అరె, ఇతడు మనకు సువార్త చెప్పినవాడుకాదు, మనకు బాప్తిస్మం యిచ్చినవాడుకాదు, మనకు మందిరం కట్టినవాడుకాదు, రొట్టె-ద్రాక్షారసం యిచ్చి మనలను నడిపించినవాడుకాదు, ఆఖరికి పరమతండ్రి ద్వారా పిలుపు కలిగినవాడు కాడు, అభిషేకం పొందినవాడు అసలేకాడు, గనుక మనం ఇతని మాటలు ఎందుకు నమ్మాలి? ఇతనిని ఎందుకు వెంబడించాలి? అనే ఆలోచించే యింగిత జ్ఞానం కూడా లేని వీరు విశ్వాసులా? అబద్దాలు వినడాన్కి చెవులు సిద్దపరచుకొని (యెహెజ్కేలు 13:19, సామె 17:4) జ్ఞానములేని వారై ప్రతీ మాటను నమ్ముచూ (సామె 14:15) వాళ్ళు పాడవ్వటమే కాకుండా ఎదుటివారిని పాడుచేయుచూ కొండెగాండ్రై తిరుగు వీరా విశ్వాసులు? హృదయమంతా తప్పుడు ఆలోచనలతో నింపుకొని, తప్పుడు ప్రచారం చేసుకుంటూ బ్రతికే వీళ్ళా విశ్వాసులు? వీళ్ళు పరమతండ్రి సమాజము అవుతారా? పరమతండ్రి సమాజమంటే అది సత్యమునకు స్థంభము. ఆధారమై యుంటుంది. *(1తిమోతి 3:15,16), అసలు సత్యమంటేనే తెలియని ఈ అబద్దికులు పరమతండ్రి సమాజము ఎలా అవుతారు? ఈ అబద్దికులకు:*

- *వ్యబిచార సంబంధమైన ఆలోచనలు అంటే ఎంతో ఇష్టం...................... హోషేయ 4:12*
- *అబద్దాలు నమ్మడం, అబద్దాలు వినడం అంటే ఇష్టం........................ యెహెజ్కేలు 13:19*
- *శరీర సంబంధమైన వారి పక్షమున ఉంటారు.............................. న్యాయాధి 9:2*
- *శత్రువులతో కలసిపోతారు................................................మార్కు 3:6*
- *మంచివారిని పాడుచేస్తూ ఉంటారు........................................ అ॥కార్య 15:26*
- *భక్తిపరులచేత హింస కలుగజేస్తూ ఉంటారు.................................అ॥కార్య 13:50*
- *పిలుపులేని వాడ్ని పాస్టరుగా ఎన్నుకుంటారు...................................మీకా 2:11*
- *సత్సంబంధులపై నిందలు మోపుతూ ఉంటారు..............................అ॥కార్య 24:2*
- *కొట్టమని ఉసిగొల్పుతారు..................................................అ॥కార్య 23:2-4*
- *భారమైన నేరాలు మోపుతారు గాని ఋజువుచేయలేరు.........................అ॥కార్య 25:7*
- *కులకట్టు, సంఘకట్టు, మొ॥గు వాక్య వ్యతిరేక కట్లు కట్టుకుంటారు............. యోహాను 9:22*
- *బలవంతంచేసి అబద్దాలు చెప్పిస్తారు........................................ యోహాను 9:22*
- *అబద్ద సాక్షులను నిలబెడతారు.............................................మత్తయి 26:59,60*
- *ఎదుటివారి స్వేచ్ఛను అపహరిస్తారు........................................ యోహాను 12:42*
- *మనుష్యుల మనస్సులు పాడుచేస్తుంటారు..................................అ॥కార్య 15:26*
- *సవాల్‌కు నిలబడరు.................................................... యోహాను 8:7,46*
- *కౌజుపిట్ట సంఘములను స్థాపిస్తారు........................................ యిర్మీయా 17:11*
- *విచారించకుండానే ఏకపక్ష తీర్పులు తీరుస్తారు.............................. యోహాను 7:51*
- *చెడ్డవాడని చెప్పమంటారు, చెప్పిస్తారు..................................... యిర్మీయా 20:10*
- *మాట్లాడవద్దని కట్లు కడతారు.............................................1థెస్స 2:16*
- *దురాత్మ ద్వారా ఆవరించబడినవారై బూతులు బండబూతులు తిడతారు........1 సమూయేలు 20:30*
- *మేనర్స్‌లేకుండా ఇంటిమీదికి దొమ్మిగా వస్తారు.............................. అ॥కార్య 17:5*
- *వేలిచూపును బట్టి తీర్పు తీర్చుతారు........................................ యోహాను 8:15*
- *గౌరవం, మర్యాదలేకుండా మాట్లాడతారు.................................... మత్తయి 26:65, 66*
- *స్నేహితులైనవారు సహితం యుక్తంగా పలకకపోవడంచేస్తారు..................యోబు 42:7*
- *జీవితంలో మరలా కలవలేని విధంగా బంధాలు తెంపుకుంటారు............. యోహాను 6:66*
- *ప్రజలను (పబ్లిక్‌ను) అబద్దములతో కలవరపరుస్తారు......................... అ॥కార్య 17:8*
- *యావె సేవకుల యెడల కుయుక్తిగా నడిచే ఆత్మ కలిగివుంటారు................కీర్తనలు 105:25*
- *యావె సేవకుల మీద అసూయపడతారు.......................................కీర్తనలు 106:16*

సశేషం

## ప్రింటింగ్ స్పాన్సర్స్ కావలెను

ప్రియ పాఠకులకు షలోం. ఇదివారకు మనం ప్రింట్ చేసిన చిన్న కరపత్రములు చాలా చక్కగా ప్రజలలో పనిచేసినవి. వాటి ద్వారా అనేకమంది సత్యసంబంధులైన విశ్వాసులు, బోధకులు ఎంతో బలపడ్డారు, స్థిరపరచబడ్డారు. అంతేకాకుండా అనేకమందికి బహుబలమైన వాక్యం అందించేవారిగా అనుభవము సంపాదించారు. ఆఖరికి వారి బైబిళ్ళలో ప్రసంగదీపికల్లా మన పత్రికలు ఉపయోగించుకుంటున్నారు. మనం ప్రింట్ చేసిన పత్రికలు తక్కువ మోతాదుల్లో ఉన్నప్పటికీ, వాటిని జెరాక్స్ తీసి పంచిన వారు ఎంతోమంది ఉన్నారు. వాక్యం ద్వారా ఎదిరించలేని తప్పుడు బోధకులకు వారు జెరాక్స్ తీసి పంపించి నోరు మయ్యించిన సంఘటనలు ఎన్నో మనకు తెలుసు. *గనుక వాటినన్నిటినీ మరలా మనం రీప్రింట్ చేయవలసి ఉంది. గనుక మీవంతు సహకారం అందించి వాటి రీప్రింట్ కొరకు మీరు సహాయపడవలసినదిగా కోరుచున్నాము.* ఇదివరకు మనం ప్రింట్ చేసిన కరపత్రముల లిస్ట్ ఈ క్రింద పొందుపరుస్తున్నాము చూడండి. *మీకు ఎవరెవరికి ఎన్నెన్ని పత్రికలు అవసరమో మాకు వ్రాయండి రీప్రింట్ అవ్వగానే మీకు పంపిస్తాము. ఈ పరిచర్యలో పాలుపొందు ప్రతీ ఒక్కొక్కరినీ పరమతండ్రియైన యావె* (యషువ మెస్సీయ) అత్యధికముగా దీవించి ఆశీర్వదించును గాక!

1. అబద్దబోధకుల ఆదివారం ఆరాధన
2. అబద్దబోధకుల గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ సన్‌డే
3. అబద్దబోధకుల లెంట్ దినములు
4. అబద్దబోధకుల క్రిస్ట్‌మస్
5. అబద్దబోధకుల ప్రభురాత్రి భోజన సంస్కారము
6. అబద్దబోధకుల యేసునామము
7. అబద్దబోధకుల మట్టలాదివారము
8. అబద్దబోధకుల క్రొత్త సంవత్సరము జనవరి 1
9. అబద్దబోధకుల వాచ్‌నైట్ సర్వీస్ డిసెంబర్ 31
10. అబద్దబోధకుల పెండ్లికాని పరిచర్యలు
11. అబద్దబోధకుల అపవిత్రనామములు
12. అబద్దబోధకుల బాప్తీస్మములు
13. అబద్దబోధకుల వాక్యంలో లేని దినములు
14. అబద్దబోధకుల సంస్థలు-సంఘాలు
15. అబద్దబోధకుల బైబిలు సొసైటీ-1
16. అబద్దబోధకుల త్రిత్వం-దిత్వం 1,2
17. అబద్దబోధకుల వితర్కవాదములు
18. అబద్దబోధకుల గుణలక్షణములు
19. అబద్దబోధకుల యహ్వే/య:వ: నామములు
20. అబద్దబోధకుల పెంతెకోస్తు సీవాన్ 6
21. అబద్దబోధకుల తెలుగు, ఇంగ్లిష్, గ్రీకు బైబిల్స్
22. అబద్దబోధకుల లూనార్ షబ్బాత్
23. అబద్దబోధకుల వాక్యంలో లేని పండుగలు
24. అంత్యకాలంలో అబద్దబోధకులు ఎవరు?
25. అబద్దబోధకుల ఆశ్రమాలు, నాయకత్వం
26. అబద్దబోధకులైన స్త్రీలు
27. అబద్దబోధకుల బైబిల్స్ మరియు తప్పుడు తర్జుమాలు
28. ఎవడీ జయశాలి ప్రకటన 6:2
29. సర్వజనులకు ఒక్కడే పరమాత్ముడు
30. బాప్తీస్మం అంటే ఏమిటి? ఏ నామంలో పొందాలి?
31. ఎవరీ రెవరెండ్లు?
32. ఆయన నిజమైన పేరేమో నీకు తెలియునా?
33. క్రైస్తవ సంస్థలు - మెస్సీయ సమాజము
34. అపోస్తలులు యూదులా లేక క్రైస్తవులా?
35. నిజమైన షబ్బాతీయుని నియమములు
36. మెస్సీయ సమాజములో నిజమైన సేవకులు
37. యేసు నామము వారి మోసం
38. గల్ఫ్ దేశములో క్రైస్తవుల స్థితి
39. మెస్సీయ నిజమరణపునరుత్థాన దినములు అబీబ్ 14-17
40. యషువ మెస్సీయ జన్మదినము ఏతానీమ్ 15
41. మీసములు-గడ్డములు తీసివేయుట బోధకులకు తగునా?
42. ఆది అపోస్తలులకు యేసు క్రీస్తు నామము తెలుసా?
43. బైబిలు పండుగలు
44. ఆది అపోస్తలులు సమాజము మీకు తెలుసా?
45. యేసునామము బాప్తీస్మము వాక్యానుసారమేనా?
46. తెలుగు బైబిలు చరిత్ర
47. మీరు పొందిన బాప్తీస్మం వాక్యానుసారమేనా?
48. మీకు క్రైస్తవులా? అయితే ఇది మీకోసమే
49. ఆది అపోస్తలులు - నకిలీ అపోస్తలులు
50. ప్రభుదినము ఆదివారమా? శనివారమా?
51. అబద్దబోధకుల సున్నతి
52. అబద్దబోధకుల కౌజుపిట్ట సంఘాలు
53. యషువ మెస్సీయ నామములో అబద్దబోధకులు

# ప్రశ్నలు – జవాబులు

**ప్రశ్న: మాకు వాక్యం బోధిస్తున్న వ్యక్తి ఒకాయన ఉన్నాడు. అతను అభిషేకం తీసుకోలేదు. బాప్తిస్మములు, పస్కా మాత్రం వేరొకరిచేత యిప్పిస్తాడట. ఆఖరికి దీవెన కూడా మాకు ఇవ్వడం లేదు. కాని ఇతనే సమాజకాపరిగా చాలామణి అవుతాడట. ఇది ఎంతవరకూ వాక్యానుసారం?**

**జవాబు :-** యషువ మెస్సీయ ద్వారా పిలువబడినవాడే సువార్త సేవకు అర్హుడు. వాళ్ళు మాత్రమే వాక్యం బోధించి / సువార్త ప్రకటించి బాప్తిస్మములు, పస్కా యివ్వగల అర్హులు. వారు మాత్రమే ప్రార్థించి దీవించగలరు.

1. కేఫా (పేతురు) బోధచేసాడు బాప్తిస్మం యిచ్చాడు.......................... అ॥కార్య 2:37-41
2. ఫిలిప్పు బోధచేసాడు బాప్తిస్మం యిచ్చాడు................................ అ॥కార్య 8:12-14
3. యోహాను బోధచేసాడు, బాప్తిస్మం యిచ్చాడు.............................. లూకా 3:7-17
4. అననీయ బోధ చేసాడు, బాప్తిస్మం యిచ్చాడు..............................అ॥కార్య 9:10-18
5. ఫిలిప్పు బోధచేసాడు, నపుంసకుడికి బాప్తిస్మం యిచ్చారు....................అ॥కార్య 8:29-40
6. సౌలు బోధచేసాడు బాప్తిస్మమిచ్చాడు........................................అ॥కార్య 19:1-6
7. శిష్యులను బోధచెయ్యమన్నాడు,
   బాప్తిస్మములను యివ్వమన్నాడు................................................మత్తయి 28:19-20

. మిగతా వారంతా దొంగలు దోచుకొనువారు; ఏదో టైంపాస్‌కో, బ్రతుకుదెరువు కొరకో, లేక దశమభాగములు,కానుకలు తీసుకోవడానికో వేసిన వేషం అది. అట్టివాడు సమాజకాపరులు అవ్వరు గాని గొఱ్ఱె వేషం ధరించిన తోడేళ్ళు. వాక్యంలో చూడండి; (అ॥కార్య 20:29,30).అంటే మీరు కాపరిలేని గొఱ్ఱెలన్నమాట. మీకు వాక్యం సరిగ్గా తెలియదన్నమాట. మీ గూర్చి లెక్క చెప్పవలసినవాడు మీకు సువార్త బోధించి, మిమ్మును సత్యమార్గమునకు నడిపించి మీకు బాప్తిస్మములు యిచ్చి, పస్కాలో పాలు పంపులు చేసి మిమ్మును దీవించిన నాయకులు ఎవరో ఒకరు ఉండి ఉండాలే? (హెబ్రీ 13:7,17, అ॥కార్య 20:27, 28) అలా మీరు లేని పక్షమున మీరు క్రూరమైన తోడేళ్ళ మధ్య ఉన్నట్లే లెక్క. అట్టి వ్యక్తి ద్వారా మీరు పరలోకం వెళ్ళరు, ఆ వ్యక్తి కూడా వెళ్ళడు. అట్టివాడు యాజకుడు కాడు. యాజకుడు కాని వాని ఆధీనంలో ఉండే మీరు విశ్వాసులు కారు. మీరు మోసపోయి మోసగాని ఊరిలో ఉన్నట్లే లెక్క. ఇప్పుడకైనా వాక్యం ద్వారా కళ్ళు తెరుచుకొని సువార్త బోధించి, వాక్యం వివరించి బాప్తిస్మం, పస్కా ఇచ్చి, మిమ్మును దీవించగల సమర్థత గల బోధకుడ్ని మీకు కాపరిగా యివ్వమని ప్రార్థించి పరమతండ్రిని వేడుకొనండి. మత్తయి 9:39-38.మీరు చెప్పిన వ్యక్తి యషువ మెస్సీయ శిష్యుడు కాడు గనుకనే బాప్తిస్మములు, పస్కా యివ్వడు, యివ్వలేడు, ఆఖరికి మీకు దీవెన కూడా అందుకే ఇవ్వలేడు.

**ప్రశ్న: బ్రదరూ, మాకు ఒక పాస్టరు ఉన్నాడు. ఆయన చెపుతాడు గాని చేయడు. మమ్మల్ని సినిమాలు చూడొద్దంటాడు ఆయన చూస్తుంటాడు. మాకు అన్నీ మంచి విషయాలే చెపుతాడు కాని ఆయన అలా ఉండడు. మరి ఇలాంటి పాస్టరు తో మేము ఎలా సహవాసం చెయ్యాలి?**

**జవాబు:-** సహవాసం చెయ్యాల్సింది పాస్టరుతో కాదు ముందు పరమతండ్రితో (1యోహాను 1:3) తరువాత పరమతండ్రి బిడ్డలతో (1కొరింథీ 14:26-33) పాస్టర్లు చెపుతారు కాని చెయ్యరు నిజమే కాదని నేనూ అనను. కాని విశ్వాసులు మాత్రం మత్తయి 23:3 ప్రకారంగా ఉండాలి. ఎందుకంటే పాస్టర్లు చేసే తప్పుడు పనులకు పాస్టర్లే ఉత్తరవాసులు సంఖ్యా 18:1-7, పాస్టర్ల తప్పులు ఎత్తేచూపే ఆధికారం విశ్వాసిగా నీకు లేదు. ఆరాధన చేసుకోవడాన్కి మందిరాన్కి నీవు వచ్చినపుడు నీ ప్రవర్తన (నీ ప్రక్కవాళ్ళ ప్రవర్తనగాని లేక నీ పాస్టరు ప్రవర్తన గానికాదు) జాగ్రత్తగా చూసుకోవాలి ప్రసంగి 5:1, పాస్టర్లు తప్పుచేస్తే పరమతండ్రి ప్రవక్తల ద్వారా వాళ్ళకి బుద్దిచెపుతాడు, అంతేగాని విశ్వాసిగా నీతో చెప్పడు. యాజకులను ఖండించే అధికారం ప్రవక్తలకే గాని విశ్వాసులకు లేదు. నీకు పాస్టరు ప్రవర్తన ఇష్టం కాకపోతే వేరొక మందిరాన్కి పోవడవమే తప్ప, వేరేగా మాట్లాడే అధికారం నీకు లేదు. అయినా అపోస్తులుడైన సౌలు సహితం ఒకమాట చెప్తున్నాడు. చదువు 2కొరింథీ 13:17-9 పాస్టర్లు చెప్పిచేయకపోయినా, విశ్వాసులైన మీరు మాత్రం వాళ్ళని పోలి జీవించవలసిన అవసరత లేదు, ఉండదు.
వాళ్ళు చెప్పినట్లు మీరు చేయండి గాని వాళ్ళు చెసినట్లు (చెడు) మీరు చేయకండి. అదే యషువ మెస్సీయ చెప్పాడు మత్తయి 23:3.

**ప్రశ్న: సువార్తకు విద్యావంతులు పనికివస్తారా లేక విద్యావిహీనులు పనికివస్తారా?**

**జవాబు:-** ఇద్దరూ పనికిరారు. విద్యావంతులు జ్ఞానులు యిర్మీయా 8:8,9 వలె ఉంటారు, ఉన్నారు. విద్యావిహీనులు 1పేతురు 3:16 లా ఉంటారు. అయితే పరమతండ్రిచే పిలువబడి ఎన్నుకోబడినవాడు విద్యావంతుడైనా/విద్యా విహీనుడైనా పనికివస్తాడు. పిలుపు, ఎన్నిక, ఆత్మజ్ఞానం, ముఖ్యం.

**ప్రశ్న: అనేకమంది వాక్యంకన్నా సోదె వినడానికే వెళుతూ ఉంటారు ఎందుకని?**

**జవాబు:-** మొదటిలో బిలాము ప్రవక్తగా పిలువబడ్డాడు. తర్వాత సోదెగాడైన బిలాము అనివ్రాయబడ్డాడు.రాజైన సౌలు మొదటిలో ప్రవక్తలో ఒకడుగా ఎంచబడ్డాడు; తర్వాత కర్ణపిచాచి దగ్గరకు సోదె వినడాన్కి వెళ్ళాడు.

ఎందుకంటే ముందు ఆత్మీయతగా ఉంటారు తర్వాత నాశనం వారిని ఆవరిస్తుంది. అందుకే ఈ నాశన పాత్రులందరూ సోదె కొరకు చాలా దూరం వెళుతూ ఉంటారు, సోదెగాళ్ళను ఇళ్ళకు పిలుచుకుంటారు. పరమతండ్రి వాళ్ళతో మాట్లాడడు అందుకే సోదెకు పరుగెడతారు (1సమూ 28:5-7, యెషయా 19:3)

**ప్రశ్న: అపహాస్యము చేసే పాటలు వాడవచ్చునా? అది దేవుని బిడ్డలకు తగునా?**

**జవాబు:-** కొన్నిసార్లు బుద్ధిలేనివార్కి బుద్ధి కలిగించడం కోసం పరమతండ్రే పాడమని చెప్పాడు (యెషయా 14:4).

**ప్రశ్న: ఆమేన్..ఆమేన్..ఆమేన్.. అని మూడుసార్లు అంటారు ఎందుకని?**

**జవాబు:-** బోధకుల బుర్రల్లో త్రిత్వమనే దయ్యపు సిద్ధాంతం గూడు కట్టుకొని ఉండడంవలన అలా అంటుంటారు. పరమతండ్రి ఒక్కడేనని, ఆయన పేరు ఒక్కటేనని తెలియక అలా అంటుంటారు. (యోబు 9:8, జెకర్యా 14:9) ఆమేన్.అని ఒక్కసారి చెబితే చాలు. అది వాక్యానుసారం చదవండి. ద్వితీ 27:14-26, ఆమేన్ అనే హెబ్రీ పదమునకు అర్థం అలాగుజరుగును గాక అని అంతేగాని అమ్మోను దేవత అనిగాని లేక ఆమేన్‌రా అనే వేరొక దేవత పేరు అని గాని కాదు. ఆమేన్ అంటే అలా జరుగును గాక అని మాత్రమే అర్థం.

**(sms మెస్సేజెస్ అందుకొనువారు ఈ నంబర్‌ను సంప్రదించండి..98493 85038)**

## ఒక నిజమైన యావె సేవకుడు

**– నశించువారికి మరణార్థమైన మరణపు వాసనగాను రక్షింపబడు వారికి జీవార్థమైన జీవపు వాసనగాను ఉంటాడు**.............................. 2 కొరింథీ 2:16

**అందుకే యషువ మెస్సీయను గూర్చి ప్రజలలో సణుగు పుట్టి ఆయనను కొందరు మంచివాడని, మరికొందరు ఆయనను మోసగాడని అన్నారు**...........యోహాను 7:12

రక్షించబడిన మనకు ఆయన మంచివాడు, నాశనపాత్రులగు యూదులకు ఆయన మోసగాడు. అది ఆనాడు ఈనాడు ఏనాడైనా ఈ లోకానికి అంతే.

**ఎడిటర్ నోట్**

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ. 50/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును.

Isaac E. Kusuma
Online A/C No. 10664134898
Bank Code 0885
SBI, Narsapur, W.G.Dt

Isaac E. Kusuma
Online A/C No. 10025001028
Bank Code 0361
Andhra Bank, Malikipuram

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved